రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి దారిది

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

- సంపుటి : 01
- సంచిక : 01
- తేదీ : 02-08-2026 శనివారం
- పేజీలు : 08

# ఆదిప్రత

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకము | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :

T MEDIA

# ఏపీలో వర్షాలు కొనసాగుతాయా..?

## ఉత్తర కోస్తాలో భారీ వర్షాలకు హెచ్చరిక



- మరో మూడు రోజుల పాటు వర్షాలు
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- గంటకు 40-50 కి.మీ. వేగంతో బలమైన గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వాతావరణ శాఖ

ఆంధ్రప్రదేశ్‌లో మరో మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో ఒకటి లేదా రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

వాతావరణ శాఖ వివరాల ప్రకారం, నిన్నటి వరకు సుమారు 22 డిగ్రీల ఉత్తర అక్షాంశం వెంబడి కొనసాగిన తూర్పు-పశ్చిమ షియర్ జోన్ (గాలుల కోత) బలహీనంగుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, యానాం ప్రాంతాల్లో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశ నుంచి గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కొనసాగ పరిస్థితుల్లో నెలకొన్నాయి.

### ఎల్ నినో ప్రభావం.. భారత్ ముందు పెద్ద గండం!

పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న ఎల్ నినో రూపంలో ప్రపంచానికి, ముఖ్యంగా మన దేశానికి అతిపెద్ద ముప్పు పొంచి ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో భానుడి భగభగలతో పాటు తీవ్రమైన వర్షపాత లోటు ఉండబోతుందంటూ షాకింగ్ అప్డేట్ ఇచ్చింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఈ విధ్వంసకర వాతావరణ పరిస్థితులు తలెత్తనున్నాయని స్పష్టం చేసింది.



# సెంట్ గులాబీ, నాటు గులాబీ.. ఇదరు సాగు చేస్తున్న రైతు..

## తేడాలు, లాభాల వివరాలు

గులాబీ, పూలలో రాణిగా ప్రసిద్ధి చెందింది. వివాహాది శుభకార్యాల నుంచి సాధారణ దైనందిన జీవితం వరకు దీనికి మార్కెట్లో ఎనలేని డిమాండ్ ఉంది. ఈ అపారమైన గిరాకీని అందిపుచ్చుకొని గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామానికి చెందిన రైతు గాదె వెంకటరెడ్డి 20 ఏళ్లుగా గులాబీ సాగులో గణనీయమైన విజయాన్ని సాధిస్తున్నారు. తన అనుభవాల ద్వారా గులాబీ సాగులో మెలకువలను, లాభాల రహస్యాలను ఆయన వెల్లడించారు.



సెంట్ గులాబీ



నాటు గులాబీ



### రకాలు, వాటి ప్రత్యేకతలు:

**సెంట్ గులాబీ:**

- సెంట్ గులాబీ పూలు రెండు రోజుల వరకు తాజాగా ఉంటాయి, ఫ్రిజ్‌లో పెడితే మరింత ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.
- దీనికి మార్కెట్లో మంచి ధర లభిస్తుంది.
- దిగుబడి ప్రారంభంలో 25-30 కిలోల వరకు వచ్చి, ఆ తర్వాత తగ్గుతుంది.

**నాటు గులాబీ:**

- నాటు గులాబీ రకం రోజువారీ వినియోగానికి మంచిది, కానీ ఎక్కువ కాలం నిల్వ ఉండదు.
- దిగుబడి రోజుకు సుమారు 10 కిలోలు వరకు ఉంటుంది.
- నాటు గులాబీకి ఏటా కత్తిరింపు చేసుకోవాలి.

మరింత సమాచారం కోసం సంప్రదించండి : గాదె వెంకటరెడ్డి, ఉండవల్లి గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.